RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 445 | 9 ఆదివారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--




## దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్

# రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

### : కేసీఆర్ నిర్ణయం



ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పరంగా సుదర్శన్ రెడ్డి కుటుంబానికి మొత్తంగా రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆయన ఇద్దరు పిల్లలకు చెరో రూ. కోటి చొప్పున ఆర్థిక సాయం అందించనుండగా, వృద్ధాప్యంలో ఉన్న ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం రూ. 25 లక్షలను బ్యాంకులో జమ చేయనున్నారు.పిల్లల చదువు, భవిష్యత్తు, కుటుంబ సంక్షేమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా పార్టీ సీనియర్ నాయకులతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సుదర్శన్ రెడ్డి దశదిన కర్మల కార్యక్రమాలు పూర్తయిన తర్వాత జిల్లా ముఖ్య నేతలు సమావేశమై కుటుంబ సంక్షేమానికి సంబంధించిన చర్యలను అమలు అమలు చేస్తారని కేసీఆర్ తెలిపారు

## కేసీఆర్ చేసినన్ని యాగాలు దేశంలో

# ఎవరూ చేసి ఉండరు

### : కేటీఆర్



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించినన్ని యాగాలు దేశంలో మరెవరూ చేసి ఉండరని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దైవబలం సిద్ధించాలంటే ముందుగా మానవ ప్రయత్నం ఉండాలని, యాగాలు నిర్వహిస్తూనే ప్రభుత్వాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు దేవాలయాలకు వెళ్లడాన్ని ఎగతాళి చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయం, రైతాంగ సమస్యలపై కనీస అవగాహన లేదని ఆయన ఆరోపించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి, ఆ జిల్లాకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.రాష్ట్ర నీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తుంటే ఇక్కడి ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. గోదావరి బోర్డు సమావేశంపై ప్రభుత్వ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్ర శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ 24 గంటల విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. 'హైడ్రా' పేరుతో పేదలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. నీటి హక్కుల పరిరక్షణ కోసం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ తరహాలోనే మరో భారీ పోరాటానికి సిద్ధమవుతామని కేటీఆర్ హెచ్చరించారు.

## ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు..

### కాల్వలు తవ్వకుండానే అంకితమిచ్చారు : జూపల్లి



తెలంగాణ తాగు, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ ప్రాజెక్టుల అంశాన్ని తెరపైకి తెస్తోందని ఆరోపించారు. జూరాలలో ఉన్న ప్రసుత నీటిమట్టంతో మొత్తం ఆయకట్టుకు నీరు అందించడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని తెలిపారు.పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాజెక్టులను బీఆర్ఎస్ పట్టించుకోలేదని మంత్రి మండిపడ్డారు. రూ.80 వేల కోట్లు పట్టే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి, కనీసం కాల్వలు కూడా తవ్వకుండానే జాతికి అంకితం ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 68.5 శాతం వాటా రావాల్సి ఉండగా... కేసీఆర్ హయాంలో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకు మాత్రమే కేటాయింపులు జరగ్గా... ఏపీకి 512 టీఎంసీలు దక్కేలా చేశారని మంత్రి మండిపడ్డారు.

## ప్రాజెక్టుల భూసేకరణను సత్వరమే పూర్తిచేయాలి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసానికి సంబంధించి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. భూసేకరణ కోసం రూ.5 వేల కోట్లను సమకూర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, అందులో రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ.3వేల కోట్లను త్వరలో విడుదల చేయనున్నట్టు కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సచివాలయంలో శనివారం సమీక్షించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మిడ్‌మానేరు ఎడమ కాలువ, పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్, జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టుల్లో పెండింగ్ పనులను పూర్తిచేయాలని తెలిపారు. ఈఎన్సీ రమేశ్‌బాబు, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌తో యుద్ధం నుంచి అమెరికా తప్పుకోవాలి

### : జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్



ఇరాన్‌తో గత ఐదు నెలలుగా సాగుతున్న యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలు పడిపోతుండటంతో... యుద్ధానికి ముగింపు పలకాలనే డిమాండ్లు స్వదేశంలో వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో, అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్, అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కార్యవర్గానికి తీవ్ర హెచ్చరికలు చేసినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. కేవలం వైమానిక దాడులతో నిర్దేశిత లక్ష్యాలను సాధించలేమని, యుఎస్-ఇరాన్ యుద్ధం మరింత విస్తరిస్తే తీవ్ర ప్రతికూల ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ట్రంప్ సలహాదారులకు అంతర్గతంగా స్పష్టం చేశారు.ఈ అంశంపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్‌లతో ఆయన చర్చించినట్లు సమాచారం. మరోవైపు, సుదీర్ఘ వైమానిక దాడుల వల్ల అమెరికాకు చెందిన 80 శాతం మిసైల్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్లు, సగానికి పైగా పేట్రియాట్ క్షిపణులు ఖాళీ అయ్యాయనే కథనాలను ట్రంప్ ఖండించినప్పటికీ, ఆయుధ కొరతపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో యుద్ధానికి ముగింపు పలకాలని డాన్ కేన్ సూచించడం అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తోంది.

## మూడేళ్లుగా మహిళా రిజర్వేషన్ చట్టాన్నిఎందుకు

# అమలు చేయలేదు?..

### కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న



మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కౌంటర్ ఇచ్చారు. 2023లోనే కాంగ్రెస్ పూర్తి మద్దతుతో బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని గుర్తుచేశారు. మూడేళ్లు గడిచినా చట్టాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.'పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా మీకంటే ఈ విషయం గురించి ఎవరికీ ఎక్కువగా తెలియదు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే కాంగ్రెస్ పూర్తి మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది' అని రాహుల్‌గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు.మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్నించారు. 2023లో ఆమోదించిన చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని స్పష్టం చేశారు. మహిళలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను చెప్పగలగాలని రాహుల్ ఇటీవల వ్యాఖ్యానించారు. మహిళల సాధికారత రాజకీయాలు, వ్యాపారానికి మాత్రమే పరిమితం కావొద్దని అన్నారు. ఇళ్లు, కుటుంబాలు, బహిరంగ ప్రదేశాల్లోనూ మహిళలకు స్వేచ్ఛ ఉండాలని చెప్పారు. దీనిపై రిజిజు స్పందిస్తూ.. కాంగ్రెస్ వైఖరిలో మార్పు కనిపిస్తోందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ బేషరతుగా మద్దతు ఇవ్వాలని కోరారు.2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించేలా రూపొందించారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఈ రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయి.మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేయాలంటూ 2026 ఏప్రిల్‌లో రాజ్యాంగ 131వ సవరణ బిల్లును తీసుకొచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ముందుగానే డీలిమిటేషన్ చేపట్టాలని ఇందులో ప్రతిపాదించారు. అయితే లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో బిల్లు ఆమోదం పొందలేదు.

# నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ..!

### : విద్యార్థులను నవ్వించిన ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ (ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసులోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు."మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమయ్యారు. కానీ, మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకోవట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళుతున్నారు" అని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధాని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా స్పందిస్తూ.. "ప్రతిభావంతులైన విద్యార్థుల్లో కొంతమంది ఆడపిల్లలు ఉంటే బాగుండేది. క్షమించాలి, కొందరు కాదు, చాలామంది ఉండాలి" అని వ్యాఖ్యానించడంతో సభలో మరోసారి నవ్వులు విరిశాయి.అనంతరం ఐఐటీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రజ్ఞ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదుపాయం ఏఐ, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఐఐటీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు క్యాంపస్ జీవితం, స్నేహితులు, గురువులు ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ విద్యార్థులకు సూచించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
9 ఆదివారం ఆగస్టు 2026

# పల్లె గుండెల్లో పుట్టిన స్వరం సినీతెరపై మోగిన మధుప్రియ గానం



మధుప్రియ చిన్ననాటి ఫోటో

## - పల్లె పాటకు పులకింత.. మధుప్రియ గాన ప్రస్థానం
## - జానపద స్వరం నుంచి సినీ గాయనిగా.. తనదైన బాణీతో ప్రత్యేక గుర్తింపు
## - తెలంగాణ మట్టి పరిమళాన్ని పలికించిన మధుర స్వరం
## - చిన్న వయసులోనే గాన ప్రస్థానం.. అవార్డుల వరకు సాగిన విజయయాత్ర



హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

చిన్న వయసులోనే పాటల ప్రపంచంలోకి అడుగుపెట్టి.. జానపద గీతాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన గాయని మధుప్రియ. పల్లె పదాలకు తన సహజమైన స్వరాన్ని జోడిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఆ తర్వాత సినీ నేపథ్య గాయనిగా ఎదిగారు.

తెలంగాణ నేటివిటీ, జానపద శైలి ఉన్న పాటలను తనదైన గాత్రంతో ఆలపిస్తూ సంగీత ప్రియుల అభిమానాన్ని సంపాదించుకున్నారు. 'వచ్చిందే' పాటతో ఆమెకు మరింత విస్తృతమైన గుర్తింపు లభించడంతో పాటు ప్రతిష్ఠాత్మక అవార్డులు కూడా అందుకున్నారు.

### పెద్దింటి మధుప్రియ

. ఆమె తల్లిదండ్రులు పెద్దింటి మల్లేష్, సుజాత. మధుప్రియ వారి రెండో కుమార్తెగా బయోగ్రఫీ వివరాలు పేర్కొంటున్నాయి. ఆమె చిన్నతనంలోనే కుటుంబం గోదావరిఖని నుంచి హైదరాబాద్‌కు తరలివచ్చినట్లు సమాచారం.
చిన్న వయసు నుంచే మధుప్రియకు పాటలంటే ఆసక్తి. ముఖ్యంగా జానపద గీతాలపై ఆమెకు ప్రత్యేకమైన మక్కువ ఏర్పడింది. ఆ ఆసక్తే క్రమంగా ఆమెను గాన ప్రపంచం వైపు నడిపించింది.

తెలంగాణ ఉద్యమనేపథ్యంలో కూడా వేదికలపై అనేక పాటలు పాడారు విప్లవ గాయకులు గద్దర్ అంటే మధుప్రియ గారికి చాలా ఇష్టం

### 'ఆడపిల్లనమ్మా..'తో గుర్తింపు

మధుప్రియ గాన ప్రయాణంలో తొలి ముఖ్యమైన మైలురాయిగా 'ఆడపిల్లనమ్మా నేను ఆడపిల్లననీ' అనే జానపద గీతాన్ని చెప్పుకోవచ్చు.

మా టీవీ నిర్వహించిన 'ఐడియా సూపర్' సంగీత కార్యక్రమంలో ఈ పాటను ఆలపించడం ద్వారా ఆమె విస్తృతంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. అప్పటికి చిన్న వయసులో ఉన్న మధుప్రియ గాత్రంలోని సహజత్వం, జానపద శైలిపై ఉన్న పట్టు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఆ పాటతో వచ్చిన గుర్తింపు ఆమెను జానపద గాయనిగా ప్రత్యేకంగా నిలబెట్టింది. అక్కడి నుంచి ఆమె గాన ప్రయాణం మరింత వేగం అందుకుంది.

### జానపదమే ఆమె ప్రత్యేకత

మధుప్రియకు జానపద సంగీతం అంటే ప్రత్యేకమైన అభిమానం. తెలంగాణ ప్రాంతపు యాస, పల్లె పదాలు, గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే పాటలను ఆమె ఎంతో సహజంగా ఆలపించగలరు.

తన గాన ప్రయాణంలో జానపద సంగీతానికి ఉన్న ప్రాధాన్యాన్ని మధుప్రియ పలుమార్లు వెల్లడించారు. తెలంగాణ జానపద పాటలపై తనకు ఎంతో మక్కువ ఉందని ఆమె ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

అందుకే ఆమె గాత్రంలో జానపద పాటలకు ప్రత్యేకమైన సహజత్వం కనిపిస్తుంది.

### 'వచ్చిందే'తో మరో స్థాయికి

మధుప్రియ కెరీర్‌లో అత్యంత గుర్తుండిపోయే పాటల్లో 'వచ్చిందే' ఒకటి. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంలోని ఈ పాటకు మధుప్రియ, రామ్‌కీ గాత్రం అందించారు.

తెలంగాణకు చెందిన అసలైన జానపద గాయని కావాల్సి ఉండటంతో మధుప్రియను ఈ పాట కోసం ఎంపిక చేసినట్లు పాటకు సంబంధించిన వివరాల్లో పేర్కొనబడింది. 2017లో విడుదలైన 'వచ్చిందే' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

పాటలోని తెలంగాణ నేటివిటీ, జానపద బాణీకి మధుప్రియ గాత్రం చక్కగా సరిపోవడంతో ఈ పాట ఆమె కెరీర్‌లో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచింది.

### ప్రతిష్ఠాత్మక అవార్డులు

'వచ్చిందే' పాట విజయంతో మధుప్రియకు అవార్డుల రూపంలోనూ గుర్తింపు లభించింది.

ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో 'బెస్ట్ ఫీమేల్ ప్లేబ్యాక్ సింగర్ తెలుగు' అవార్డును మధుప్రియ అందుకున్నారు.

అదే విధంగా సింహ అవార్డ్స్‌లో 'బెస్ట్ ఫీమేల్ ప్లేబ్యాక్ సింగర్ తెలుగు' పురస్కారాన్ని కూడా ఆమె అందుకున్నారు
.
జానపద గీతాలతో చిన్న వయసులోనే గుర్తింపు తెచ్చుకున్న గాయని.. సినీ నేపథ్య గానంలోనూ తన ప్రతిభను నిరూపించి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవడం విశేషం.

### బిగ్‌బాస్‌లోనూ కనిపించిన మధుప్రియ

గాయనిగా ప్రేక్షకులకు పరిచయమైన మధుప్రియ బిగ్‌బాస్ తెలుగు తొలి సీజన్లో కంటెస్టెంట్‌గా పాల్గొన్నారు. 2017లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు.

సంగీత వేదికపై తన గాత్రంతో పరిచయమైన మధుప్రియ.. బిగ్‌బాస్ ద్వారా తన వ్యక్తిత్వాన్ని కూడా ప్రేక్షకులకు పరిచయం చేసుకున్నారు. ఆమె 13వ రోజున షో నుంచి ఎలిమినేట్ అయినట్లు అందుబాటులో ఉన్న వివరాలు పేర్కొంటున్నాయి.

తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో కూడా వేదికలపై అనేక పాటలు పాడారు విప్లవ గాయకుడు గద్దర్ అంటే మధు ప్రియ గారికి చాలా ఇష్టం

### పాటే ప్రాణంగా..

మధుప్రియ గాన ప్రయాణంలో ప్రత్యేకంగా కనిపించే అంశం ఆమెకు జానపద సంగీతంపై ఉన్న అభిమానం. మారుతున్న సంగీత ప్రపంచానికి అనుగుణంగా సినీ పాటలు పాడుతూనే.. తనకు తొలి గుర్తింపు తెచ్చిన జానపద గీతాలను ఆమె మరువలేదు.

ఆమె స్వరంలో తెలంగాణ యాస వినిపించినప్పుడు పల్లె వాతావరణం శ్రోతలకు గుర్తుకు వచ్చేలా ఉంటుంది. అదే ఆమె గానానికి ఉన్న ప్రత్యేకత.

### పల్లె పాట నుంచి సినీ గానం వరకు..

చిన్న వయసులోనే పాటల ప్రపంచంలోకి అడుగుపెట్టిన మధుప్రియ.. తన గాత్రంతో క్రమంగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. లిఆడపిల్లనమ్మా నేను ఆడపిల్లననీ తో వచ్చిన తొలి గుర్తింపు నుంచి వచ్చిందేతో వచ్చిన సినీ ఖ్యాతి వరకు ఆమె ప్రయాణం ఆసక్తికరంగా సాగింది.

జానపద గీతాలను తన స్వరంతో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. సినీ నేపథ్య గాయనిగా కూడా సత్తా చాటిన మధుప్రియ.. తెలుగు సంగీత ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకున్నారు.

### స్వరంలో పల్లె పరిమళం.. గానంలో ప్రత్యేక ముద్ర

మధుప్రియ కథ కేవలం ఒక గాయని విజయగాథ కాదు. చిన్న వయసులోనే తన ప్రతిభను గుర్తించి, పాటనే తన ప్రయాణంగా ఎంచుకుని, జానపద సంగీతం నుంచి సినీ నేపథ్య గానం వరకు ఎదిగిన కళాకారిణి కథ.

పల్లె పాటకు ఉన్న సహజత్వాన్ని తన గాత్రంలో నిలుపుకుంటూ.. తెలుగు సంగీత ప్రపంచంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మధుప్రియ గాన ప్రస్థానం మరింత ఉన్నత శిఖరాలను చేరాలని సంగీతాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

## - హర్ ఘర్ తిరంగా విజయవంతానికి బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలి
## - స్టేషన్ ఘనపూర్ బిజెపి ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం, ఆగస్టు 7:
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు నిర్వహించనున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) పిలుపునిచ్చారు.
రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ అధ్యక్షతన శు క్రవారం నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేయాలని వెంకటేశ్వర్లు కోరారు. దేశవ్యాప్తంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చే అద్భుతమైన కార్యక్రమంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ నిలుస్తుందని అన్నారు.
నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా సగర్వంగా ఎగిరేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు దైతల రంజిత్,



సీనియర్ నాయకులు కల్పగురి ప్రభాకర్, మార్క వెంకట్ రెడ్డి, యమంకి కొంరెల్లి, బీజేవైఎం నాయకులు బోళ్ళ అఖిల్, కీర్తి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు వల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప్ ప్రైం స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు.




హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గల సంకల్ప్ ప్రైం స్కూల్ లో బోనాల ఉత్సవాలు ఘనంగా కన్నుల పండువగా జరిపారు.పాఠశాల విద్యార్థులు బోనాలు ఎత్తుకుని పోతురాజు విన్యాసాలతో మహంకాళి అమ్మవారి పాటలతో డప్పు వాయిద్యాలు వాయిస్తూ వేపకొమ్మలు చేతబూని నృత్యాలు చేసి సభికులను విశేషంగా ఆకట్టుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ యం శంకరమూర్తి డైరెక్టర్ శివనారాయణ సీనియర్ అధ్యాపకులు సంజీవరావు జ్యోతి ప్రజ్వలన చేసి నైవేద్యం సమర్పించి కార్యక్రమం ప్రారంభం చేసారు.ఈ కార్యక్రమములో సంకల్ప్ ప్రైం స్కూల్ ప్రిన్సిపాల్ సంతోషం మరియు టీచర్లు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినుల ప్రతిభ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 8:-
రంగారెడ్డి జిల్లా: క్రీడల ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో షైన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాలికల వాలీబాల్ పోటీలు నిర్వహించారు. 'క్రీడలతో బాలికలకు సాధికారత' కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలికల జట్లు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రతినిధులు, శారీరక విద్య ఉపాధ్యాయులు విద్యార్థినులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, శివకుమార్, తుర్కయాంజల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారిణులను అభినందించారు.షైన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ చి.పరమేశ్వరి మాట్లాడుతూ.. బాలికల సాధికారత విద్యతో పాటు క్రీడల ద్వారా కూడా సాధ్యమవుతుందన్నారు. క్రీడలు విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వం, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంచుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సమాన క్రీడా అవకాశాలు కల్పించి వారి ప్రతిభను వెలికితీయడమే సంస్థ లక్ష్యమన్నారు.బాలికలు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కొత్తకుర్మ మంగమ్మ సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులు పాల్గొని క్రీడాకారిణులను అభినందించారు.

# ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా మరియు సోషల్ మీడియా రిపోర్టర్స్ ద్వారా కార్మిక శాఖ వారికి గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి!



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్
ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులకు న్యాయమైన వేతనం, కనీస సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి, అదే విధంగా వారు ఏ రాష్ట్రానికి సంబంధించిన వారు అయినప్పటికీ ఆరోగ్య భద్రత కల్పించాలి.కార్మాగారాలలో పనిచేసే కార్మికులు, వివిధ గనులలో పనిచేసేవారు, బొగ్గు గనులలో పనిచేసేవారికి, తాపి మేస్త్రికి, పారగాళ్లకు, అడ్డ మీద వచ్చి రోజువారి కూలి పనులు చేసుకొని బతికే వారికి, రైతు కూలీలకు, ప్రముఖుల ఇండ్లలో పనిచేసుకొని బతికే వారికి, హోటళ్ళలో పనిచేసుకొని బతికే వారికి, హాస్పిటల్స్‌లో ఎశీబంవ నెవవజూఱఅస్త్ర ఇతరత్రా పనులు చేసే వారికి, ప్రైవేటు వావఞబతీఱఎ స్త్రఖుతీఎం కు, వాహనాలు నడిపే వారికి, ఉద్యాన వనాలలో, +ఎవీజ లో పనిచేసే కార్మికులకు, అందరికి, ప్రతి ఒక్కరికి, ఆటో నడిపే వాళ్ళకి, ఝ×ఱ ఐతీఱజవతీం లకు ఇలా ప్రతి ఒక్కరికి పనికి తగ్గ వేతనంతో పాటు ఆరోగ్య భద్రత కార్డులు, ఇన్సూరెన్సులు, రక్షణ మరియు వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజల తరపున, మా పార్టీ తరఫున, మీడియా మిత్రుల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేయడం జరిగింది!
ఇట్లు
మీవీ. దశరథ్ నాయక్
సీనియర్ జర్నలిస్ట్
స్టేట్ ప్రెసిడెంట్
లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
9 ఆదివారం ఆగస్టు 2026

## ప్రపంచ రికార్డు సాధనకు సిద్ధమైన ఆల్వాల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కరాటే క్రీడాకారుడు వి. సుధాకర్



హైదరాబాద్, ఆగస్టు 08: తెలంగాణకు చెందిన జాతీయ స్థాయి కరాటే క్రీడాకారుడు, మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని ఆల్వాల్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వి. సుధాకర్ అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ రికార్డు సాధించేందుకు సిద్ధమవుతున్నారు.జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, ప్రముఖ కరాటే గురువు డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి పర్యవేక్షణలో, భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రపంచ రికార్డు ప్రయత్నంలో వి. సుధాకర్ పాల్గొననున్నారు.ఈ రికార్డు ప్రయత్నంలో 9 రకాల కరాటే టెక్నిక్స్‌తో కేవలం 8 నిమిషాల్లో 80 శాబాద్ (రాక్) టైల్స్‌ను విరగగొట్టే సాహసాన్ని ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 9న హైదరాబాద్‌లోని జీవీఆర్ కరాటే అకాడమీలో నిర్వహించబడనుంది.వి. సుధాకర్ 2013లో జీవీఆర్ కరాటే అకాడమీలో చేరి కరాటేలో శిక్షణ పొందుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా ప్రిజన్స్ డ్యూటీ మీట్లో జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించడంతో పాటు, పలు రాష్ట్ర, జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకుని తన ప్రతిభను చాటుకున్నారు.ప్రస్తుతం ఆల్వాల్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా ప్రజాసేవ అందిస్తూనే, క్రీడా రంగంలోనూ నిరంతర సాధన కొనసాగిస్తున్న వి. సుధాకర్ ప్రపంచ రికార్డు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి, భారతదేశానికి మరింత గౌరవం తీసుకురావాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్నారు.ఈ సందర్భంగా జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, ప్రధాన శిక్షకులు డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, వి. సుధాకర్ క్రమశిక్షణ, అంకితభావం, కఠోర సాధనకు ప్రతీక అని, ప్రపంచ రికార్డు ప్రయత్నంలో విజయవంతమై తెలంగాణకు, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నోటీసు వచ్చిందా..

### పత్రాలతో సమాధానం ఇవ్వండి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 8:–
రంగారెడ్డి జిల్లా: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కనిపించకపోయినా అర్హులైన ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేసింది. ఓటరు జాబితాలో పేరు లేకపోవడం లేదా సంబంధిత అంశాలపై నోటీసు జారీ కావడం మాత్రమే తుది తొలగింపుగా భావించరాదని అధికారులు తెలిపారు.ఎన్నికల అధికారుల నుంచి నోటీసు అందుకున్న వారు మాత్రమే అందులో పేర్కొన్న సూచనల మేరకు అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారికి సమర్పించాలని సూచించారు. పత్రాల ప్రతులను స్వయంగా ధ్రువీకరించి సమర్పించాలని పేర్కొన్నారు.జనన తేదీ, జన్మస్థలాన్ని బట్టి పత్రాల సమర్పణలో మార్పులు ఉంటాయని అధికారులు వివరించారు. 1987 జూలై 1కి ముందు జన్మించిన వారు తమ జనన తేదీ లేదా జన్మస్థలాన్ని నిర్ధారించే ఏదైనా సంబంధిత పత్రాన్ని సమర్పించాలి. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమతో పాటు తండ్రి లేదా తల్లి జనన వివరాలను నిర్ధారించే పత్రాలను ఇవ్వాలి. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమతో పాటు తల్లిదండ్రుల జనన వివరాలకు సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.జనన ధ్రువపత్రం, పాస్‌పోర్టు, విద్యా ధ్రువపత్రాలు, శాశ్వత నివాస ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, పింఛన్ చెల్లింపు ఉత్తర్వులు, భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రాలు తదితరాలను నిబంధనల ప్రకారం సమర్పించవచ్చని తెలిపారు. విదేశాల్లో జన్మించిన వారు భారత రాయబార కార్యాలయం జారీ చేసిన జనన నమోదు ఆధారాలను ఇవ్వాల్సి ఉంటుంది.ముసాయిదా జాబితాలో పేరు లేని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని అధికారులు మరోసారి స్పష్టం చేశారు. నోటీసు అందిన వారు మాత్రమే సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించి పత్రాలు సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పారదర్శకంగా సవరణ ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## ఆర్యభట్టలో అలరించిన బోనాల సంబరం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 8:–
హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బోనాల పండుగను గౌతమి నగర్‌లోని ఆర్యభట్ట పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం బోనాల సందడితో కళకళలాడగా, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.కార్యక్రమానికి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు వారసత్వ సంపదగా పేర్కొన్నారు.మారుతున్న కాలంలో చిన్నారులకు పండుగల విశిష్టతను తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు.బోనాల వంటి పండుగలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేలా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో బోనాల వేడుకలను చక్కగా నిర్వహించిన యాజమాన్యం, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి, డివిజన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీధర్ రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూకల్ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీ ఎన్నిక

### - కృష్ణ మాదిగ ఉద్యమం సబ్బండ కులాలకు మేలు

### - ఎమ్మార్పీఎస్ చిట్యాల మండల ఇన్చార్జ్ బొల్లి బాబు మాదిగ



హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
చిట్యాలమండలం జూకల్ గ్రామంలో లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి నూతన గ్రామ కమిటీలు వేయడం జరిగింది కో ఇన్చార్జ్ నేరెళ్ల ఓదెలు మాదిగ దొడ్డే శంకర్ మాదిగ ఆధ్వర్యంలో......
పద్మ శ్రీ, మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఆరోగ్య శ్రీ సాధించిన, ఫలితాలను వివరించడం జరిగినది
అనంతరం.. ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం లో.. ఎమ్మార్పీఎస్ చిట్యాల మండల ఇంచార్జ్ బొ ల్లి బాబు మాదిగ హాజరై మాట్లాడుతూ.. 30సంవత్సరాల పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ .. రాజి లేని ఉద్యమం చేసి బడుగు బలహీన వర్గలా కొరకు ఆరోగ్య శ్రీ సాధించిన మంద కృష్ణ మాదిగ ...అంతే.కాకుండా.మహిళా ల పైన జరుగుతున్న అరాచకాల.. పోరాటం చేసి.. ఫాస్ట్రక్ కోర్టు లను సాధించిన ఎమ్మార్పీఎస్
ప్రజలు గురించి ఉద్యమం చేసుకుంటూ...59 కుల ల మాదిగ మాదిగ ఉప కులల కు ఎక్కడఅన్యాయం జరిగిన వారికి న్యాయం చేసే అంతవరకు ఉద్యమం చేసి వారికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమం చేసిన నాయకుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు ఎమ్మార్పీఎస్ లో ఉప కులాలను 1,2,3.రాజ లా సుప్రీం కోర్టు ద్వారా వర్గీకరణ సాధించిన మహా గొప్ప వ్యక్తి మంద కృష్ణ మాదిగ .అని అన్నారు.
మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు చిట్యాల మండలంలో , గ్రామ కమిటీ లు నిర్మించాలని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు నిర్మించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీలకు ప్రతి గ్రామములో ఉన్నటువంటి దళిత మేధావులు ఉద్యోగస్తులు అందరూ ఎమ్మార్పీఎస్ లో భాగ్య స్వాములు అవ్వాలని గ్రామ కమిటీలకు సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు
జూకల్ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక.
అధ్యక్షులు. మొలుగూరి ఐలయ్య.
ఉపాధ్యక్షులు. గుర్రం భద్రయ్య మొలుగూరి రాజు.
ప్రధాన కార్యదర్శి. కొమ్ము గోపాలకృష్ణ.
సంయుక్త కార్యదర్శి. మొలుగురి సదానందం. మేకల రామస్వామి
కార్యదర్శి. మొలుగూరి రాజు. మేకల రామస్వామి.
కోశాధికారి. ఎం రాజు
యువసేన గ్రామ కమిటీ ఎన్నిక.
అధ్యక్షులు. ఎం విష్ణువర్ధన్
ఉపాధ్యక్షులు. మేకల రాజేష్. రవితేజ. చరణ్
ప్రధాన కార్యదర్శి. చక్రి అభిరామ్.రవి.
కార్యదర్శి.బండారిభద్రయ్య. శివకుమార్. కృష్ణ. రామస్వామి

## గ్రంధాలయాల అభివృద్ధికి.. మలిదశ గ్రంథాలయోద్యమం చేపట్టాలి

### ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్



హైదరాబాద్, ఆగస్టు 08: తెలంగాణ ఉద్యమ తరహాలో ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి కోసం మలిదశ గ్రంథాలయోద్యమం చేపట్టాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ అన్నారు. తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ అధ్యక్షతన శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 'తెలంగాణ ప్రజా గ్రంథాలయాలు ప్రస్తుత స్థితి సవాళ్లు మరియు భవిష్యత్తు దిశ నిర్దేశము' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రజలకు విజ్ఞానం అందించేవి గ్రంథాలయాలని, ఇటువంటి గ్రంథాలయాలను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో చర్చించేందుకు అభివృద్ధి నివేదిక తయారు చేయాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా జిల్లా గ్రంథాలయ సంస్థలకు ప్రజలు కట్టే ప్రాపర్టీ టాక్స్ ద్వారా మున్సిపల్, గ్రామ పంచాయితీలు వసూలు చేసే అమౌంట్ నుంచి 8 శాతం పర్సంటేజ్ లైబ్రరీ సెస్ కింద ఆయా జిల్లా గ్రంథాలయ సంస్థలకు ఎప్పటికప్పుడు చెల్లిస్తేనే గ్రంథాలయాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇప్పటి వరకు వివిధ మున్సిపాలిటీలు, పంచాయతీలు కొన్ని వందల కోట్ల రూపాయలు జిల్లా గ్రంథాలయ సంస్థలకు బకాయిలుగా ఉన్నాయని కొక్కుల దేవేందర్ తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధి గూర్చి, గ్రంథాలయ సెస్ గురించి, రిక్రూట్మెంట్ గురించి ప్రొఫెసర్ ఎస్.సుదర్శన్ రావు వివరించారు. కార్యక్రమంలో వనం దుశ్యంతల, తుమ్మ సత్యనారాయణ, సుధాకర్ గౌడ్, ప్రొఫెసర్ ప్రఫుల్ల చంద్ర, సంగిశెట్టి శ్రీనివాస్, కస్తూరి ప్రభాకర్, దాచేపల్లి బుచ్చయ్య, సోమ శివయ్య, షేక్ ఆదం షఫీ, బైరి నర్సయ్య, పి.చంద్రయ్య, బి.మహేందర్ కె. వెంకటేశ్వర్ రెడ్డి, కుమారస్వామి, గ్రంథాలయ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత యువ భారత నిర్మాణమే "శాపథ్" లక్ష్యం

### ఆగష్టు 11న మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన ర్యాలీ

### అగర్వాల్ సమాజ్ తెలంగాణ "శాపథ్" చైర్మన్ రామ్ నివాస్ బన్సల్



హైదరాబాద్, ఆగస్టు 08: దేశంలో డ్రగ్స్ రహిత యువ భారత నిర్మాణమే అగర్వాల్ సమాజ్ తెలంగాణ, సామజిక ఉద్యమం "శాపథ్" లక్ష్యం అని అగర్వాల్ సమాజ్ తెలంగాణ "శాపథ్" చైర్మన్ రామ్ నివాస్ బన్సల్ తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో "శాపథ్" ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవేంద్ర శాస్త్రి, డైరెక్టర్లు కన్నయ్య గడియ, శిశిర్ కేడియా, న్యాయ సలహాదారు విశాల్ కేడియా లతో కలసి రామ్ నివాస్ బన్సల్ మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన ర్యాలీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే హాని గురించి అవగాహన, మాదకద్రవ్యాలకు వద్దు చెప్పండి" అనే సందేశాన్ని ప్రచారం చేయడానికి బలమైన మరియు సురక్షితమైన సమాజాన్ని నిర్మించడానికి "శాపథ్" పేరుతో అగర్వాల్ సమాజ్ తెలంగాణ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలలొ రాష్ట్ర ప్రభుత్వ విద్య శాఖ, పోలీస్ శాఖ, ఈగల్ ఫోర్స్ అంటి – డ్రగ్స్ టీం ల సహకారం తో మహత్తరమైన సామజిక ఉద్యమం ప్రారంభించిందని అన్నారు. ఇందులో భాగంగానే ఆగష్టు 11న మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడం. ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య రహిత జీవితం కోసం సందేశాలను పంచుకోవడానికి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి అని తెలిపారు. దేవేంద్ర శాస్త్రి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత యువ భారతం కోసం "శాపథ్" ఆధ్వర్యంలో, అగర్వాల్ శిక్ష సమితి, లయన్స్ క్లబ్, సమర్పణ్ సహకారంతో 2026 ఆగష్టు 11న ఉదయం 8 గంటలకు మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన ర్యాలీ వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులతో హైదరాబాద్, చారిత్రాత్మక చార్మినార్ నుండి పత్తర్ గట్టి అగర్వాల్ బాలికల పాఠశాల మైదానం వరకు జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర మాదకద్రవ్యాల నిరోధక విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య జండా ఊపి ప్రారంభిస్తారని, అనంతరం మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సజ్జనార్, పోలీస్ ఉన్నతాధికారులతోపాటు ప్రముఖ వైద్యులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## తాడేపల్లిలో బ్రహ్మం చౌదరిని పరామర్శించిన సీఎం చంద్రబాబు



కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై, చికిత్స అనంతరం తాడేపల్లిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను సీఎం స్వయంగా వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మం చౌదరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మం చౌదరి కుటుంబ సభ్యులతోనూ చంద్రబాబు మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నాదెండ్ల బ్రహ్మం చౌదరి ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురైన విషయం తెలిసిందే. ఆయన తీవ్ర అస్వస్థతకు లోనుకావడంతో, కుటుంబ సభ్యులు హుటాహుటిన తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనను పరీక్షించి చిన్నమెదడులో మూడు చోట్ల రక్తం గడ్డకట్టినట్లు గుర్తించారు. అత్యవసర చికిత్స అనంతరం బ్రహ్మం చౌదరి క్రమంగా కోలుకుంటున్నారు.ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, సీఎం చంద్రబాబు నేరుగా ఆయన నివాసానికి వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. పూర్తిగా కోలుకునేంత వరకు ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని వైద్యులకు సీఎం సూచించినట్లు సమాచారం.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన టిపిసిసి సాంస్కృతిక సేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర గడ్డం

-------------------------------------

## - తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ టి పి సి సి సాంస్కృతిక సేన ( కల్చరల్ వింగ్ )

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

జయశంకర్ భూపాలపల్లి కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి నివసించుటకు నీడలేని పేద బీద కళాకారులకు ప్రతి కళాకారునికి రెండు గుంటల ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కళాకారులకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని నిద్రాహారాలు మాని కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని కలం పట్టి గలమెత్తి వేదికలపై వెలుగులు నింపుతూ అహర్నిశలు శ్రమించిన కళాకారులకు నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలి సిరా చుక్కలే ప్రాణంగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో కష్టపడుతున్న కళాకారులను ఆదరించాలి దీ=ూ ప్రభుత్వంలో అర్హత లేని కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి నిజమైన కళాకారుల గొంతు గోశారు అప్పటి స్వార్థపరుల చేతిలో నిజమైన కళాకారులు ఉద్యోగం కోల్పోయారు పదేళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ పాలనలో కళాకారులకు ఒరిగిందేమీ లేదు తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులు అంత ఏకమై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు శ్రమించి పాటతో పట్టం కట్టారని కలంతో కనువిప్పు కలిగించారని ఇలాంటి నిస్వార్థ కళాకారులను అన్ని విధాలా ఆదుకోవాలని జయశంకర్ భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన టిపిసిసి సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర గడ్డం ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు మ్మెల్యే గౌరవ శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు చొరవ తీసుకొని మా యొక్క కుటుంబాలలో వెలుగులు నింపుకోట కోసం ఉద్యోగాలు ఇప్పించడం కోసం ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం మా కళాకారులను సాదుకోవడం కోసం మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారికి కళాకారుల ఆవేదనను తెలియజేసి పార్టీ కోసం పనిచేసిన ప్రతి కళాకారునికి ఉద్యోగ అవకాసం కల్పించి ప్రతి ఒక్క విషయంలో కళాకారులను కాపాడుతూ వారికి జీవన భృతి కల్పించడంలో గౌరవ శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు జిల్లా కళాకారులకు న్యాయం చేసి ఆదుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీపీసీసీ సాంస్కృతి సేన అధ్యక్షులు రమేష్ చంద్ర గడ్డం కోరారు

కళాభవన్ ఏర్పాటు చేయాలి

=================

చరిత్ర కలిగిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కళాభవన్ లేకపోవడం చాలా బాధాకరం ఎన్నో ఏళు ్లగా ప్రతి కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ఒక వేదిక లేకుండా కళాభవన్ లేకుండా ఒక స్థిరత్వం లేక ఏదైనా కార్యక్రమం చేసుకోవాలంటే ఎలాంటి ఆశ్రయం లేక ఎక్కడో ఒకలాగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పూట గడుపుతున్న కళాకారులకు



భూపాలపల్లి జయశంకర్ జిల్లా శాసనసభ్యులు గౌరవ శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు కళాభవన్ వెంటనే సాంక్షన్ చేసి కళాకారులను ఆదుకోవాలని టీపీసీసీ సాంస్కృతిక సేన సంస్థ జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర గడ్డం వేడుకున్నారు జయశంకర్ గడ్డపై ఒక ఉద్యమ ప్రస్థానం గలిగిన భూపాలపల్లిలో కల్చరల్ ఆక్టివిటీ చేసుకోవడం కోసం ఎమ్మెల్యే గారు ఉదార స్వభావంతో కళాభవన్ ను ఏర్పాటు చేసి కళాకారుల కలలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాం కష్టపడ్డ టిపిసిసి సాంస్కృతిక సేన కల్చరల్ వింగ్ భూపాలపల్లి కళాకారుల కోసం గౌరవ శ్రీ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి దృష్టి కూడా తీసుకువెళ్లి ఈ రెండు సంవత్సరాల కాలంలోపు కళాభవన్ పూర్తి చేసి నిరూపించుకోవాలని మనవి చేస్తున్నాం

# ఉపసర్పంచ్‌పై దాడి.. కఠిన చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్




రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ ఎస్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి ఆగస్టు 8 :- యాచారం మండల పరిధిలోని ధర్మన్నగూడ ఉపసర్పంచ్ గౌర నాగరాజుపై శుక్రవారం జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాగరాజును అభివృద్ధి పనులను అడ్డుకున్న బండ చెన్నయ్య, బండ శ్రీనివాస్, బండ అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు భౌతికంగా దాడి చేయడం జరిగిందని.ప్రజాప్రతినిధులపై వరుసగా దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నెల రోజుల క్రితం తక్కళ్లపల్లి తండా ఉపసర్పంచ్‌పై కూడా దాడి జరిగిందని గుర్తుచేశారు.ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. నాగరాజుపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.బాధితుడికి న్యాయం జరగకపోతే డీసీపీ, డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని కార్తీక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, గౌరవ అధ్యక్షులు శివ గౌడ్, ఉపాధ్యక్షులు రోహిత్ , మచ్చ అనిల్ కుమార్ ,రాజు, మధుకర్ రెడ్డి వివిధ మండలాల ఫోరం అధ్యక్షులు ,ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు గురుకుల పాఠశాలలో నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక

## విద్యార్థుల భవిష్యత్తు కోసం పేరెంట్స్ కమిటీ సహకరించాలి



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 08:)

చిలుకూరు గురుకుల బాలుర పాఠశాల& కళాశాల ప్రిన్సిపాల్ శౌరి రాజు

విద్యార్థుల ఉజలా భవిష్యత్తు కోసం పేరెంట్స్ కమిటీ అన్ని విధాలుగా సహకరించాలన్నారు శనివారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర, పాఠశాల కళాశాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ శౌరి రాజు చిలుకూరు గురుకుల పాఠశాల కళాశాల మాజీ చైర్మన్ బేగరి రాజు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ఎస్ ఆర్ శంకర్ స్థాపించిన గురుకుల పాఠశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని ఆలోచనతో ఆ రోజుల్లో ఉన్నటువంటి ప్రభుత్వాలు ఉన్నతమైనటువంటి ఆలోచనతో గురుకుల పాఠశాలలో నెలకొల్పారన్నారు నేడు గురుకుల పాఠశాలలో ప్రైవేటు కళాశాలతో దీటుగా పోటీ పడుతున్నాయని ఎంతోమంది పేద విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లుగా తయారవుతున్నారని అన్నారు ఇలాంటి గురుకుల పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఎంతో ద్రోధ పడుతుందని అన్నారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు నక్క మాణిక్యం, వెంకటేశ్వర్లు, దిలీప్,ప్రధాన కార్యదర్శి జి శ్యామలయ్య, సహాయ కార్యదర్శి మల్లేశం, కోశాధికారి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు బి శ్రీనివాస్, శ్వేత, పాడు, రాజేందర్, వెంకటేష్, విజయ్ భాస్కర్, గజేందర్, సురేష్, రాజు, ఆంజనేయులు, శివ శంకర్, పాల్గొన్నారు

# బోనాల సందడిలో చిన్నారుల సంబరం






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 8:- రంగారెడ్డి జిల్లా: మన్నెగూడ,ఆషాఢ మాసం బోనాల పండుగను పురస్కరించుకుని మన్నెగూడలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చిన్నారులతో బోనాల వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు.చిన్నారులు రంగురంగుల అలంకరణలతో బోనాలను సిద్ధం చేసి, వాటిని తలపై మోస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించే సంప్రదాయాన్ని చిన్నారులకు పరిచయం చేశారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. చిన్నారుల సందడి, సంప్రదాయ వేషధారణలు, బోనాల అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుష్మా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చిన్ననాటి నుంచే విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా వాటి పరిరక్షణకు దోహదపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

# ఉల్లాస్ కేంద్రాల బలోపేతానికి పటిష్ట చర్యలు




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 8:- రంగారెడ్డి జిల్లా:జిల్లాలో నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు, చదువు మధ్యలో నిలిచిపోయిన వారికి పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించేలా ప్రోత్సహించేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా ఉల్లాస్ అభ్యాస కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.జిల్లా అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి సూచనల మేరకు జిల్లాలోని 27 మండల వనరుల కేంద్రాల్లో ఉల్లాస్ అభ్యాస కేంద్రాల బలోపేతం, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ నమోదుపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మెప్మా ప్రాజెక్టు అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది, సంఘ సమాఖ్య ప్రతినిధులు, వనరుల వ్యక్తులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.నిరక్షరాస్య మహిళలకు ఉల్లాస్ పుస్తకాలు, అభ్యసన సామగ్రి అందజేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలో నిరక్షరాస్య మహిళలను ఉల్లాస్ కేంద్రాలకు తీసుకురావడంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. అక్షరాస్యులైన ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు తన సంఘంలోని నిరక్షరాస్య మహిళకు చదవడం, రాయడం నేర్పే బాధ్యత తీసుకోవాలని కోరారు.పనులకు వెళ్లే మహిళల కోసం సాయంత్రం 7 నుంచి 7.30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం 3.30 నుంచి 4 గంటల వరకు ఉల్లాస్ కేంద్రాలను నిర్వహించాలని సూచించారు. అలాగే 15 ఏళ్లు నిండిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో నమోదు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.ఉల్లాస్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, ప్రతి స్వయం సహాయక సంఘం మహిళ విద్యాభ్యాసానికి దోహదపడేలా పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమాన్ని వయోజన విద్య ఉప సంచాలకులు కె. అనిత పర్యవేక్షించారు.

# సరూర్ నగర్ ఎస్ఐ మారయ్య గౌడ్ గారికి ఆత్మీయ సత్కారం..

## - సేవలను కొనియాడిన డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు.





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్ సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల బదిలీపై వెళ్తున్న శ్రీ మారయ్య గౌడ్ గారిని డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు ఈ రోజు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆత్మీయంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధనరాజ్ గౌడ్ మాట్లాడుతూ ాఅ మారయ్య గారు అంకితభావంతో తన విధులు నిర్వహిస్తూ ప్రజల మన్నలను పొందారని ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి అర్థం వచ్చేటట్లు ప్రజల మధ్య ఉంటూ స్టేషన్కు వచ్చిన వారి సమస్యలను శ్రద్ధగా విని తక్షణం పరిష్కరించడానికి ప్రయత్నించేవాడని, అతడు బదలిపై వెళ్ళటం బాధగా ఉందని కానీ ఉద్యోగ ధర్మం ప్రకారం బదలీలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జంగారెడ్డి, జనార్దన్ గౌడ్, సురేష్ గౌడ్, భార్గవ్ గౌడ్, సన్నీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొత్తులపై జనసేన తెలంగాణ శాఖ కీలక వ్యాఖ్యలు



తెలంగాణలో పొత్తులపై జనసేన రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శంకర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తుల అంశాన్ని పార్టీ అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ జాతీయ నాయకులు నిర్ణయిస్తారని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకునే విషయం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పరిధిలోని అంశం పరిధిలోనిది కాదని ఆయన స్పష్టం చేశారు.బీజేపీతో పొత్తు కుదరకపోతే తెలంగాణలో జనసేన సొంతంగా ఎన్నికల బరిలోకి దిగుతుందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జనసేనకు ఆదరణ క్రమంగా పెరుగుతోందని చెప్పారు. పవన్ కల్యాణ్ మంచి పనులు చేస్తున్నారనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని.. దీంతో ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తెలిపారు.మరోవైపు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు కూడా పొత్తులపై శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో పార్టీ పెద్దలను కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.జాతీయ స్థాయిలో బీజేపీ, జనసేన మిత్రపక్షాలుగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో మాత్రం రానున్న ఎన్నికల్లో ఇరు పార్టీల మధ్య పొత్తు ఉంటుందా? లేదా? అన్నదానిపై ప్రస్తుతం స్పష్టత లేదు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# నేడు చెప్పల్ బజార్ లో బుజిలి మహాంకాళి అమ్మవారి జాతర



హైదరాబాద్, ఆగస్టు 08: బోనాల పండుగ సందర్భంగా యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఆదివారం చెప్పల్ బజార్ లో బుజిలి మహాంకాళి అమ్మవారి జాతర ఉంటుందని నిర్వహాకులు లడ్డూ యాదవ్ తెలిపారు. ఆదివారం రాత్రి 7 గంటలకు బుజ్జిలి మహాంకాళి అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు, 10వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు అమ్మవారి రథోత్సవం, పోతరాజులు, జానపద కళాకారుల ప్రదర్శన ఉంటుందని అన్నారు.

# కేరళలో ట్రంప్ అల్లుడి పర్యటన

### : భారీ వర్షంలో హౌస్‌బోట్ షికారు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్లుడు, ప్రముఖ వ్యాపారవేత్త మైఖేల్ బౌలోస్ శనివారం కేరళలోని ఆలప్పుజలో పర్యటించారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ, ఆయన బ్యాక్‌వాటర్స్‌లో హౌస్‌బోట్ షికారు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ పర్యటన నేపథ్యంలో కేరళ ప్రభుత్వం ఆయనకు 'రాష్ట్ర అతిథి' హోదా కల్పించడమే కాకుండా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.
ఎనిమిది మంది సభ్యుల బృందంతో కలిసి బౌలోస్ ఆలప్పుజ చేరుకున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా పున్నమడ సరస్సు ప్రధాన ప్రవేశ ద్వారం జలమయమైంది. దీంతో ఆయన హౌస్‌బోట్ వద్దకు చేరుకోవడానికి పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేశారు. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పటికీ, బౌలోస్ ఈ పర్యటనను ఎంతగానో ఆస్వాదిస్తూ కనిపించారు. తనను చూసేందుకు వచ్చిన ప్రజలకు ఆయన అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ పర్యటన అనంతరం ఆయన తిరిగి కొచ్చికి వెళ్లనున్నారు. 'వెనిస్ ఆఫ్ ది ఈస్ట్'గా పేరుగాంచిన ఆలప్పుజలో ఆగస్టు 22న ప్రతిష్ఠాత్మక నెహ్రూ ట్రోఫీ బోట్ రేస్ జరగనుంది. ఈ రేసు ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలో బౌలోస్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది బోట్ రేస్ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మైఖేల్ బౌలోస్ 2022లో డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫానీ ట్రంప్‌ను వివాహం చేసుకున్నారు.

# ఏపీపై ఎల్‌నినో పంజా..

### - కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్



వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను విరుస్తామని హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని షర్మిల ఆరోపించారు. "పాలనను గాలికొదిలేసి, కులమత కొట్లాటల్లో, కేసుల్లో, మోదీ పొగడ్త సభల్లో మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బిజీగా ఉన్నారు. అటు వైసీపీ, ఇటు కూటమి రెండూ ఒకటే. వీరికి రాష్ట్రం, ప్రజల బాగోగులు పట్టవు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆరేడు నెలలుగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందని ప్రపంచవ్యాప్తంగా హెచ్చరికలు వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కనీస కంటింజెన్సీ ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని దుయ్యబట్టారు. జిల్లాల వారీగా సమీక్షలు, రైతులకు మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం క్వాంటం, డేటా సెంటర్లంటూ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న లక్షలాది రైతుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరఫున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు.

కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:

1. ఎండిపోయిన పంటలకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలి.
2. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలి.
3. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు కూడా నీరందేలా చూడాలి.
4. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి.
5. రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి.
6. ఎల్‌నినో నష్టాలను అంచనా వేసి ప్రతి రైతుకు ఉచితంగా పంటల బీమా వర్తింపజేయాలి.
7. పశుగ్రాసం కొరత తీర్చేందుకు పాడి రైతులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలి.

తక్షణమే మేల్కొని మంత్రులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రైతులను ఆదుకోవాలని షర్మిల సూచించారు. "ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే రైతులు, ఇతర వర్గాల ప్రజలతో కలిసి మీ సర్కారు వెన్ను విరిచి మరీ నిలదీస్తారని మరవకండి" అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సాహిత్యంలో లెజెండ్ గద్దరన్న

## గద్దర్ వర్ధంతి సభలో జన నాట్యమండలి నాయకుడు సంజీవ్

## హనుమకొండలో ఘనంగా గద్దర్ వర్ధతి సభ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతి నిధి హనుమకొండ

జనం సమస్యలకు జనం బాషను, జనం యాసను, భౌతికవాదాన్ని జోడించి సాహిత్యంలో కొత్త ఒరవడిని సృష్టించిన గొప్ప కవి, కళాకారుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాహిత్యంలో లెజెండ్ అని జననాట్యమండలి నాయకుడు సంజీవ్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో గద్దర్ గళం ఆధ్వర్యంలో విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ 3 వ వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన ఆయన మాట్లాడారు. తరతరాలుగా దేశంలో జరుగుతున్న దోపిడి, దేశ భూస్వామ్య, పాలకుల దోపిడీకి ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ తోడై దోపిడి ఎలా కొనసాగిందో, ఆ దోపిడిలో చిక్కుకున్న ప్రజలు ఎలా విలవిలలాడారో గద్దర్ ప్రతి పాటలో కనపడుతుందని అన్నారు. ప్రజల అజ్ఞానం, మూఢనమ్మకాలు, పాలకుల దోపిడి, పోలీసుల ప్రవర్తనపై ప్రజల బాషలో, పలు భాషల్లో పాడి ప్రజలను చైతన్యం చేసి ప్రజా యుద్ధానికి సిద్ధం చేసిన యుద్ధ నౌక గద్దర్ ప్రపంచంలోనే గొప్పవాడని అన్నారు. గద్దర్ అజ్ఞాతంలో ఉన్నపుడు అన్న కోసం మూడు సంవత్సరాలు ఆటో నడిపి గద్దరన్నను సాధుకున్నట్లు ఆవేదనతో మాట్లాడాడు. సాంస్కృతిక ఉద్యమంలో నిర్మాణాత్మకమైన సమస్యల గురించి గద్దర్ వ్రాశాడని, సామ్రాజ్యవాదం గురించి, అమెరికా దోపిడి గురించి రచించి పాడిన గద్దర్ కార్మికుల గురించి, కర్షకుల గురించి, మహిళల గురించి, కూలీల గురించి, తల్లుల త్యాగం గురించి, విద్యార్థుల త్యాగాల గురించి ఏ వర్గాన్ని కూడా విస్మరించకుండా చైతన్యపరిచి తన జీవితాంతం పోరాటం చేశాడని అన్నారు. ఆయా వర్గాల సమస్యలపై, ప్రజల విముక్తికై గద్దరన్న పాడిన పాటలను సంజీవన్న పాడి సభను ఉత్తేజపరిచారు.





గద్దరన్న ఆశయ సాధన కోసం ఆయన లాగ అంకితబావంతో కృషి చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఫ్యూడలిజంతో ప్రజాస్వామిక చర్చలు సాధ్యం కావని, అందుకే పీడిత వర్గాలు విప్లవించాయని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన గద్దర్ గళం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ పాలకులు గద్దర్ పేరును మాత్రమే వాడుకుంటున్నాయని, ఆయన ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తున్నారని విమర్శించారు. గౌరవ అతిథి యశపాల్ మాట్లాడుతూ జనపదాలను విప్లవీకరించాలనే లక్ష్యంతో గద్దర్ అద్భుతమైన పాటలు రాశాడని వివరించారు. గద్దర్ పేరుతో ఒక సాహిత్య సాంస్కృతిక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దర్ విగ్రహాన్ని హన్మకొండలో ఏర్పాటు చేయాలని ప్రొ. తిరునహరి శేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎగ్గడి సుందర్ రామ్ స్వాగతం పలుకగా సిపిఎం నాయకులు చుక్కయ్య, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు రమక్క, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లన్న, అసంఘటిత కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు నలిగింటి చంద్రమౌళి, డి బి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్, డాక్టర్ మంద వీరస్వామి, తెలంగాణ శ్యాం, సీనియర్ న్యాయవాదులు పులి సత్యనారాయణ, రామస్వామి, షేక్ అబ్దుల్ నబీ, విలాసాగరం సురేందర్ గౌడ్, బండి మొగిలి, సారంగపాణి, రాచకొండ ప్రవీణ్ కుమార్, వివిధ సంఘాల నాయకులు వలి ఉల్లా ఖాద్రీ, నున్న అప్పారావు, నరోత్తమ్ సూరీ, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, కోండ్ర నరింగరావు, దూడల సాంబయ్య, సింగారపు అరుణ న్యాయవాదులు గురిమిల్ల రాజు, ప్రభంజన్, రాజేందర్, చెరిపెల్లి ఆనంద్, కామ్రేడ్ వివిధ సంఘాల నాయకులు గుమ్మడిరాజు సాంబయ్య, జనగాం కుమారస్వామి, కన్నం సునీల్, అంకేశ్వరపు రాంచందర్, శ్యాం, చారువాక, ఓంబ్రహ్మం, కళక్క, రాదక్క, మాదాసి సురేష్, కెదాసి మోహన్ సంఘి ఎలేందర్, కేడల ప్రసాద్, కన్నాల రవి, అంబాల అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు కళాకారులు బి.కె, మచ్చ దేవేందర్, గద్దర్ సాంబయ్య, యోచన, దార దేవేందర్, రామంచ భరత్, సుదమల్ల అశోక్, సురేష్ మహాజన్, మైస ఎర్రన్న, సారంగపాణి, జూపాక శివ, పుల్యాల నరేష్, జోగు రాజు భరత్, దప్పు శ్రీకాంత్, తండ సదన్న, తోట కైలాస్, ఎండి రజియా, ఎర్రబెల్లి విజయ, లోహిత రవి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వైఖరిలో మార్పు కనిపిస్తోంది..

## - కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు



మహిళల స్వేచ్ఛపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. గురువారం నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' కార్యక్రమంలో మహిళలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పగలిగే పరిస్థితి ఉండాలని రాహుల్ అన్నారు. శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అంశంపై మరింత వివరంగా స్పందించారు. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఇప్పుడు బేషరతుగా మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళల్లో ఉన్న శక్తి పూర్తిస్థాయిలో బయటకు రావడం లేదని రాహుల్ అన్నారు. మహిళలు తమకు నచ్చిన విషయాలపై స్వేచ్ఛగా మాట్లాడాలని చెప్పారు. ఇళ్లలో, కుటుంబాల్లో, సమాజంలో తమ అభిప్రాయాలను చెప్పే అవకాశం ఉండాలని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు అంగీకరించని విషయాలపై కూడా మహిళలు తమ అభిప్రాయం చెప్పగలగాలని అన్నారు. పురుషుల ఆధిపత్యం నుంచి మహిళలకు కొంత స్వేచ్ఛ అవసరమని చెప్పారు. అప్పుడే దేశం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ వైఖరిలో మార్పునకు సంకేతంగా కనిపిస్తున్నాయని రిజిజు అన్నారు. "మహిళల విషయంలో రాహుల్‌గాంధీ వైఖరిలో మార్పు కనిపిస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్ మహిళా రిజర్వేషన్ బిల్లుకు బేషరతుగా మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నాను" అని చెప్పారు.
మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లో పార్లమెంట్ ఆమోదించింది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించేలా ఈ చట్టం ఉంది. అయితే దీని అమలుకు నియోజకవర్గాల పునర్విభజన అవసరం. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ బిల్లును తిరిగి తీసుకొచ్చేందుకు విపక్షాల మద్దతును ప్రభుత్వం కోరుతోంది. రాహుల్‌గాంధీతో గురువారం రిజిజు ఫోన్‌లో మాట్లాడారు. బిల్లును త్వరగా తీసుకొస్తే మహిళా రిజర్వేషన్ల అమలు వేగంగా జరిగే అవకాశం ఉందని వివరించారు. మహిళా రిజర్వేషన్ల అమలు కాకపోతే వారిలో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని చెప్పినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 2026 రాజ్యాంగ సవరణ బిల్లు ఏప్రిల్‌లో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందలేదు. ఈ బిల్లును తిరిగి ప్రవేశపెట్టే అంశంపై ప్రభుత్వం, విపక్షాల మధ్య చర్చ కొనసాగుతోంది.

# పంచం ఎలా మారుతుందో చెప్పలేం.. కానీ, గెలవాలంటే..!

## : యువతకు మోదీ కీలక సందేశం



ప్రపంచం వేగంగా మారుతోంది.. టెక్నాలజీతో పాటు ఉద్యోగాలు, పరిశ్రమలు కూడా కొత్త రూపం దాలుస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ ప్రయాణంలో ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ఉండేవారే భవిష్యత్తులో విజయం సాధిస్తారని అన్నారు. ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో శనివారం మోదీ ప్రసంగించారు. ప్రపంచంలో వ్యూహాత్మక మార్పులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. టెక్నాలజీ అభివృద్ధి ఈ మార్పులకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రాబోయే 20-30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో కచ్చితంగా చెప్పలేమన్నారు. అయితే మార్పులు సవాళ్లతో పాటు కొత్త అవకాశాలను కూడా తీసుకొస్తాయని తెలిపారు. ప్రస్తుత తరం యువతకు ప్రత్యేక బాధ్యత ఉందని మోదీ అన్నారు. వచ్చే 30-35 ఏళ్లలో వారు తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణంపై ప్రభావం చూపుతాయని చెప్పారు. తాము తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుందో యువత ఆలోచించాలని సూచించారు. పరిశోధన, కొత్త ఆలోచనల్లోనూ యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ పథకం ద్వారా యువ పరిశోధకులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ పరిశోధనా సంస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. పరిశోధన రంగానికి రూ.1 లక్ష కోట్ల వరకు నిధులు సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' ద్వారా ప్రముఖ అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ దేశంలోని చిన్న పట్టణాలకూ అదనపు ఖర్చు లేకుండా అందుతున్నాయని మోదీ తెలిపారు. ఐఐటీ ఢిల్లీలో 3,000 మందికి పైగా విద్యార్థులకు పట్టాలు అందించారు. ఇందులో 587 మంది పీహెచ్‌డీ విద్యార్థులు ఉన్నారు. అదే కార్యక్రమంలో ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇది ఏఐ, డేటా సైన్స్, ఆధునిక కంప్యూటింగ్, పరిశోధనకు ఉపయోగపడనుంది.

RNI No Tel / 2012 /4241
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

# ఇది నీ శ్రమకు తగిన ప్రతిఫలం వరుణ్..

## 'కొరియన్ కనకరాజు'పై మెగాస్టార్ చిరంజీవి ప్రశంస

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన 'కొరియన్ కనకరాజు' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. హారర్-కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తున్న నేపథ్యంలో, మెగాస్టార్ చిరంజీవి చిత్ర యూనిట్‌ను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఈ సినిమా గురించి ఎక్కడ చూసినా 'నవ్వులే నవ్వులు' అనే మాట వినిపిస్తోందని చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. "డియర్ వరుణ్ తేజ్.. నువ్వు ఈ విజయానికి పూర్తిగా అర్హుడివి. నీ శ్రమకు, నిజాయతీకి సరైన ప్రతిఫలం దక్కింది" అని అభినందించారు.






దర్శకుడు మేర్లపాక గాంధీ, కమెడియన్ సత్య, హీరోయిన్ రితికా నాయక్, నిర్మాతలకు కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ అనంతపురం యువకుడిగా, విలక్షణమైన బాడీ లాంగ్వేజ్, రాయలసీమ యాసలో మాట్లాడి అలరించారు. అనంతపురం జిల్లా పెనుగొండ నేపథ్యంలో సాగే ఈ కథలో, కియా కంపెనీలో పనిచేసే అమ్మాయిని ప్రేమించడం, ఆపై కొరియన్ సంస్కృతికి సంబంధించిన పరిణామాలు నవ్వులు పూయిస్తాయి. తాను త్వరలోనే ఈ చిత్రాన్ని చూస్తానని, ఇది మరింత పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చిరంజీవి తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం మెగాస్టార్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఉదయనిధిని విజయ్ అరెస్ట్ చేయిస్తారని కలలో కూడా ఊహించలేదు: విశాల్



రాజకీయ నాయకులు బహిరంగ వేదికలపై మాట్లాడేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ సినీ నటుడు విశాల్ సూచించారు. ఆయన దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మకుటం' (తమిళంలో 'మగుడం') సినిమా ప్రచారానికి సంబంధించిన ఇంటర్వ్యూలో డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్, నటి త్రిషపై ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందించారు. సభలలో మాట్లాడే ముందు సిద్ధం చేసుకున్న ప్రసంగాలు అయితే ఎలాంటి ఇబ్బందులు రావని, అప్పటికప్పుడు మాట్లాడే సమయంలోనే పొరపాట్లు దొర్లుతాయని విశాల్ అభిప్రాయపడ్డారు. "లయోలా కాలేజీలో నా సీనియర్ (విజయ్), నా బ్యాచ్‌మేట్ (ఉదయనిధి) ని ఇలా ఒకరోజు అరెస్ట్ చేయిస్తారని కలలో కూడా ఊహించలేదు. ప్రస్తుతం విజయ్ రాజకీయాల్లో ఉన్నారు, ఇదంతా పొలిటికల్ గేమ్‌లో భాగమే" అని విశాల్ వ్యాఖ్యానించారు. మరోవైపు, తమిళనాడు రాజకీయాల్లో విశాల్ ఎంట్రీపై కూడా ఊహాగానాలు జోరందుకున్నాయి.

# ఎన్టీఆర్ గారిని ట్రోల్ చేయలేదు..

## కొరియన్ కనకరాజు టీమ్ క్లారిటీ



మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లేటెస్ట్ సినిమా కొరియన్ కనకరాజు ఈరోజు థియేటర్లలోకి వచ్చిన విషయం తెలిసిందే. డైరెక్టర్ మేర్లపాక గాంధీ తెరకెక్కించిన ఈ సినిమాకి నిన్న రాత్రి పడిన ప్రీమియర్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్లాన్ చేసిన వందకు పైగా ప్రీమియర్ షోలు అన్నీ హౌస్ ఫుల్ అవ్వడంతో మంచి స్టార్ట్ అయితే లభించింది. ఇక ఈరోజు ఉదయం ఆటల నుంచి పబ్లిక్ మౌత్ టాక్ పాజిటివ్ గా ఉండటంతో బుక్ మై షో యాప్ లో ఈ సినిమా బలంగా ట్రెండ్ అవుతోంది. అయితే సినిమాకు వస్తున్న రెస్పాన్స్ ను చూసి చిత్ర యూనిట్ మీడియాతో ముచ్చటించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సినిమా రిలీజ్ కు ముందు తాను చాలా టెన్షన్ పడ్డానని హీరో వరుణ్ తేజ్ ఓపెన్ గా వివరణ ఇచ్చారు. కానీ నిన్న రాత్రి ప్రీమియర్స్ నుంచి వస్తున్న టాక్ చూశాక తన మైండ్ చాలా రిలాక్స్ అయిందని అన్నారు. తన కెరీర్ లో దాదాపు ఆరు ఏళ్ల గ్యాప్ తర్వాత మళ్లీ ఇంత పెద్ద సక్సెస్ చూడటం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. థియేటర్లలో స్క్రీన్ మీద తన యాక్టింగ్ కు జనాల నుంచి మంచి అప్లాజ్ వస్తోందని వరుణ్ తేజ్ చెప్పుకొచ్చారు. సినిమాలో ముఖ్యంగా కమెడియన్ సత్యతో కలిసి చేసిన కామెడీ సీన్స్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నాయని టాక్ వస్తోంది. ఈ ట్రాక్ సినిమాకు బాగా ప్లస్ అయిందని ఆయన అన్నారు. అదే క్రమంలో సోషల్ మీడియాలో సీనియర్ ఎన్టీఆర్ గారిని ట్రోల్ చేశారంటూ వస్తున్న వార్తలపై డైరెక్టర్ మేర్లపాక గాంధీ నేరుగా స్పందిస్తూ అభిమానులకు ఒక క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. సినిమాలో కమెడియన్ సత్యతో చేయించిన ఇమిటేషన్ కేవలం ఆ సిట్యువేషన్ కి తగ్గట్టుగా సరదా కోసం డిజైన్ చేసింది మాత్రమేనని డైరెక్టర్ గాంధీ వివరణ ఇచ్చారు. అంతటి గొప్ప లెజెండరీ నటుడిని కించపరిచే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని చెప్పారు. కావాలని తప్పుగా చూపించాలనే ఆలోచన తమ టీమ్ లో ఎవరికీ లేదని ఆయన వెల్లడించారు. ఎక్స్ ప్రెస్ రాజా తర్వాత తనకు మళ్లీ దొరికిన బెస్ట్ కమర్షియల్ సక్సెస్ ఇదేనంటూ సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఆయన స్పెషల్ గా థాంక్స్ చెప్పారు. ఈ సినిమా విజయంతో తన కొడుకు వాయువ్ తేజ్ తనకు బాగా కలిసొచ్చాడని వరుణ్ తేజ్ ఈ మీట్ లో ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. బాబు పుట్టిన తర్వాత బాక్సాఫీస్ దగ్గర ఇలాంటి ఒక సాలిడ్ హిట్ అందుకోవడం నిజంగా తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఇన్నాళ్లుగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న తనకు ఈ రిజల్ట్ ఒక కొత్త ఎనర్జీ ఇచ్చిందని అన్నారు. ఇక సినిమా రిలీజ్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి గారు కూడా తనతో ఫోన్లో మాట్లాడారని వరుణ్ తేజ్ ఈ సందర్భంగా వెల్లడించారు. సినిమాకు వస్తున్న పాజిటివ్ టాక్ గురించి తెలుసుకుని ఆయన దాదాపు అరగంట పాటు తనతో ముచ్చటించారని చెప్పారు. త్వరలోనే ఆయన కూడా సినిమా చూసి తన ఫీడ్ బ్యాక్ ఇస్తారని వరుణ్ ఆనందం వ్యక్తం చేశారు.

# కొత్త ఫోన్, ఎవరు మాట్లాడేది? నిహారిక జోష్ చూసారా!

నటిగా.. యాంకర్ గా.. నిర్మాతగా ఆల్ రౌండర్ పనితనం చూపించిన నిహారిక ఇటీవలి కాలంలో సోషల్ మీడియాల్లోను జోరుమీద ఉన్నారు. మెగా ప్రిన్సెస్ నిరంతర ఫోటోషూట్లు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా కొత్త ఫోటోలను షేర్ చేస్తూ నిహారిక -కొత్త ఫోన్, ఎవరు మాట్లాడేది?- అంటూ సరదా క్యాప్షన్‌ను జోడించారు. ఈ స్టైలిష్ లుక్ కోసం పనిచేసిన డిజైనర్లు, స్టైలిస్టులు, ఫోటోగ్రాఫర్లకు ధన్యవాదాలు తెలుపుతూ పెట్టిన పోస్ట్‌కి కొన్ని గంటల్లోనే వేల సంఖ్యలో లైక్‌లు, కామెంట్లు వచ్చిపడ్డాయి. అభిమానులు ఈ ఫోటోలపై రకరకాల కామెంట్లతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొందరు -యువరాణి- అని కొనియాడగా... మరికొందరు -అందం ఓవర్‌లోడ్ అయింది- అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఒక అభిమాని సూపర్ మార్కెట్‌లోని మెరిసే కూరగాయలతో పోలుస్తూ చేసిన సరదా కామెంట్ అందరి దృష్టినీ ఆకర్షించింది. కేవలం అభిమానులే కాకుండా, సినీ రంగానికి చెందిన వర్ధమాన రచయితలు, దర్శకులు కూడా ఈ పోస్ట్ ద్వారా నిహారిక దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. నిహారిక సొంతంగా బ్యానర్ స్థాపించి నిర్మాణం వైపు అడుగులు వేయడంతో చాలామంది యంగ్ టాలెంట్స్ తమ వద్ద ఉన్న విభిన్నమైన కథలను వివరణాత్మక కామెంట్ల ద్వారా షేర్ చేస్తూ తమకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. మొత్తానికి నటిగా, నిర్మాతగా తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న నిహారిక, ఇలాంటి గ్లామరస్ ఫోటోషూట్‌లతో అభిమానులకు నిరంతరం టచ్‌లో ఉంటోంది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్న ఈ యంగ్ బ్యూటీ.. అటు గ్లామర్ పరంగానూ...ఇటు ప్రొడక్షన్ పరంగానూ ఇండస్ట్రీలో తన మార్కును స్పష్టంగా చూపిస్తోంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల నిర్మించిన -కమిటీ కుర్రోళ్లు- చిత్రం జాతీయ అవార్డులలో -ఉత్తమ తెలుగు చిత్రం-తో పాటు -బెస్ట్ మేకప్- విభాగంలో అవార్డులను కైవసం చేసుకోవడం సరికొత్త ఉత్సాహాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ జాతీయ పురస్కార గుర్తింపుపై తీవ్ర భావోద్వేగానికి లోనైన నిహారిక.. సినీ పరిశ్రమలో ఎంతో పాపులారిటీ ఉన్న మెగా కుటుంబ



వారసత్వంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును, స్వతంత్ర స్థానాన్ని సంపాదించుకున్నాననే నమ్మకం ఈ విజయం ద్వారానే తనకు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. నటనతో పాటు నిర్మాణ రంగానికి వచ్చిన తాను... సరైన కథలను ఎంచుకుంటే జాతీయ స్థాయి గౌరవాన్ని కూడా అందుకోగలననే బలమైన ఆత్మవిశ్వాసాన్ని ఈ చిత్రం అందించింది. తొలి యత్నంలోనే జాతీయ అవార్డును అందుకోవడంతో నిర్మాతగా నిహారికపై బాధ్యత మరింత పెరిగింది. స్టార్ క్యాస్టింగ్ కంటే కూడా కథా బలం, కొత్తతరంలో ప్రతిభావంతులై నటీనటులు, దర్శకులను ప్రోత్సహించే దిశగానే నిహారిక తన తదుపరి ప్రాజెక్టులను నిర్మించాలని నిర్ణయించుకున్నారు. కంటెంట్ ఆధారిత చిత్రాల ద్వారా ప్రేక్షకులను అలరించడమే కాకుండా... నమ్మకమైన కథలతో పాటు స్థానిక కళాకారులకు వెండితెరపై అవకాశాలు ఇవ్వడమే తన తదుపరి లక్ష్యమని నిహారిక స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే నిహారిక కొణిదెల తన సొంత బ్యానర్ లో -రాకాస- అనే ఫాంటసీ-కామెడీ చిత్రాన్ని నిర్మించారు. సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించగా, పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై మానస శర్మ దర్శకత్వంలో దీనిని నిర్మించారు. 2026 ప్రథమార్థంలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించడమే కాకుండా.. ఒక నిర్మాతగా బాధ్యతాయుతమైన ప్రణాళికను చాటిచెప్పింది. నిర్మాతగా సక్సెస్ అందుకుంటూనే... 2026లో నటిగా కూడా తమిళ చిత్రం -మద్రాస్ కారన్-తో పాటు తెలుగులో కథా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులలో నటిస్తూ నిహారిక రెండు వైపులా తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు.









